# బీఆర్ఎస్‌లోకి పెద్దఎత్తున చేరికలు


ఎదులాపురం: పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న

ఎదులాపురం, నవంబర్ 11 : బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి వేల మంది గులాబీ గూటికి చేరుతున్నారని ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కార్ టాక్సీ యూనియన్ 100 మంది సభ్యులు పార్టీలో చేరారు. చేరిన వారికి జోగు రామన్న గులాబీ కండువాలు కప్పి ఆహ్వానం పలికారు. అలాగే మేడిగూడ గ్రామానికి చెంది బీజేపీ వార్డు సభ్యులు గేడం విఠల్‌తో పాటు నాయకులు గంగారం నేతృత్వంలో 30 మంది చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేరని స్పష్టం చేశారు. కాంగ్రెస్ హయాంలో ఎదుర్కొన్న ఇబ్బందులను ఇప్పటికి మర్చిపోలేదని పేర్కొన్నారు. కనీసం వసతులు కల్పిండచంతో పాటు అన్ని రంగాలను అభివృద్ధి బాటలో నడుపుతున్న బీఆర్ఎస్‌పై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు. యువత సైతం బీఆర్ఎస్ వైపు చూస్తోందన్నారు. యువత భవితకు భరోసా కల్పించేదిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు అష్రాప్, సాజిదొద్దీన్, దుర్వ నగేశ్, బుట్టి శివకుమార్, పర్వీన్ సుల్తానా, జోగు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం

ఎదులాపురం, నవంబర్ 11 : విద్య, వైద్యం వంటి ప్రధానరంగాలకు తగు ప్రాధాన్యతను ఇచ్చి ప్రజల ఇక్కట్లను దూరం చేశామని, అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పాటుపడుతోందని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఖానాపూర్, అంబేద్కర్‌నగర్‌కు చెందిన 70 మంది యువకులు పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పనితీరుకు ఆకర్షితులై యువత పార్టీలో చేరుతుండడంపై హర్షం వ్యక్తం చేశారు. మరోవైపు పట్టణంలోని కిల్లా పంజేశా, పర్కోట కాలనీల్లో మున్సిపల్ చైర్మన్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలతోపాటు మ్యానిఫెస్టోలోని అంశాలను వివరించారు. కారు గుర్తు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజానీ, కో ఆప్షన్ సభ్యుడు ఎజాజ్, మోబిన్, నాయకులు గంగారెడ్డి పాల్గొన్నారు.


ఎదులాపురం : మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న యువకులు

# కారుకు ఓటు.. అభివృద్ధికి చోటు

- ఆదిలాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం


ఎదులాపురం: రాంనగర్‌లో ప్రచారం చేస్తున్న డీసీసీబీ చైర్మన్, వార్డు ఇన్‌చార్జులు

ఎదులాపురం, నవంబర్ 11 : కారు గుర్తుకు ఓటు వేస్తేనే ఆదిలాబాద్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని 10వ వార్డు రాంనగర్‌లో బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు, వార్డు ఇన్‌చార్జి విజ్జగిరి నారాయణతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అభివృద్ధికి చిరునామాగా ఉన్న ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి చిలుక విలాస్, రావుల సామన్న, కౌన్సిలర్ సుజాత – భూమన్న, నాయకులు దయాకర్, అశోక్, మునీర్, రాజేశ్, వికాస్ రెడ్డి, రత్నాకిశోర్, గీత, అజయ్, ఇంతియాజ్, రహమాన్, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఆదిలాబాద్ రూరల్ : ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

### అంబేద్కర్ నగర్‌లో..

ఎదులాపురం, నవంబర్ 11 : జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌లో వార్డు ఇన్‌చార్జి, అధికార ప్రతినిధి బీ గంగారెడ్డితో కలిసి మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజానీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ విడుదల చేసిన మ్యానిఫెస్టో గురించి ఇంటింటికీ తిరుగుతూ వివరించారు. ఎన్నికలో ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్నకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు ఎజాజ్, నాయకులు శౌకత్‌అలీ, ఆయుబ్, నవీన్ పాల్గొన్నారు.

### ఇంటింటికీ ప్రచారం

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 11 : జిల్లా కేంద్రంలోని 16వ వార్డు సుందరయ్యానగర్, ఖుర్షిద్‌నగర్ కాలనీలో ం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు రోకండ్ల రమేశ్, ఫ్లోర్ లీడర్ బండారి సతీశ్, సయ్యద్ సాజిదొద్దీన్, సలీం, తిరుమన్ వామన్, కాలనీవాసులు పాల్గొన్నారు.

### గిమ్మ గ్రామంలో ..

జైనథ్, నవంబర్ 11 : ఆదిలాబాద్ ఎమ్మెల్యేగా జోగు రామన్నను గెలిపించాలని ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డితో కలిసి నాయకులు మండలంలోని గిమ్మ గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు ఊశన్న, నాయకులు ప్రశాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, సర్పంచ్‌లు ప్రభాకర్, ఉమేశ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి

నార్నూర్, నవంబర్ 11 : అన్ని వర్గాల అభ్యున్నతికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని పీఏసీఎస్ ఇన్‌చార్జి చైర్మన్ ఆడె సురేశ్ అన్నారు. శనివారం మండలంలోని తాడిహత్నూర్ గ్రామంలోని ఎస్సీగూడ వాడలో నాయకులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ మ్యాని ఫెస్టోను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఆసిఫాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో భీంపూర్ సర్పంచ్ రాథోడ్ విష్ణు, నాయకులు ఫడ్ విష్ణు, విద్యారాణి, దుర్గే కాంతారావ్, ఫిరోజ్‌ఖాన్, సుల్తాన్‌ఖాన్, పరమేశ్వర్, సయ్యద్‌ఖాసీం పాల్గొన్నారు.


తాడిహత్నూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## ఘనంగా నేషనల్ ఎడ్యుకేషన్ డే

ఎదులాపురం, నవంబర్ 11 : దేశ ప్రథమ విద్య శాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం విశేష సేవలందించారిని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. మౌలానా అబుల్ కలాం అజాద్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నేషనల్ ఎడ్యుకేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అబుల్ కలాం అజాద్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు సాజిదొద్దీన్, పర్వీన్ ఫేరోజ్, పర్వీన్ సుల్తానా, సలీం పాషా పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయండి

బజార్‌హత్నూర్, నవంబర్ 11 : ఇచ్చోడలో ఈ నెల 16వ తేదీన నిర్వహించే సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నాయకులు పిలునిచ్చారు. శనివారం బజార్‌హత్నూర్‌లోని తిరుమల ఫంక్షన్ హాల్‌లో కార్యకర్తలతోసమావేశం నిర్వహించారు. మండలంలోని 30 గ్రామ పంచాయతీ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాడానికి గల జనసమీకరణపై చర్చించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల కన్వీనర్ నానం రమణ, పాక్స్ చైర్మన్ మేకల వెంకన్న, నాయకులు మడిగే రమేశ్, రమణ, గణేశ్, చిల్కూరి భూమయ్య, లింగన్న, లక్కం రాములు, సాయన్న, సూది నందు, యోగి, రియాజ్, ఆయా గ్రామల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుని కుటుంబానికి పరామర్శ

బోథ్, నవంబర్ 11: కౌఠ(బీ) గ్రామ మాజీ ఉప సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు గడ్డల రమణ తల్లి ఇటీవల మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యులను శనివారం ఎంపీపీ తుల శ్రీనివాస్ పరామర్శించారు. ఆయన వెంట సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు బీ శ్రీధర్‌రెడ్డి, నాయకులు స్వామి, రమేశ్, రాజేశ్వర్, జుగాదిరావ్, విజయ్, భీంరావ్, భీముడు, శ్రీనివాస్, లింగు, సోమేశ్వర్ ఉన్నారు.

# బీజేపీ ఎంపీ వివాదాస్పద వ్యాఖ్యలు

- గిరిజన పథకాలకు ప్రధాని మోదీ అడ్డుపడుతున్నారన్న సోయం బాపురావు


మాట్లాడుతున్న ఆదిలాబాద్ బీజేపీ ఎంపీ సోయం బాపురావు

ఆదిలాబాద్, నవంబర్ 11(నమస్తే తెలంగాణ) : ఆదిలాబాద్ బీజేపీ ఎంపీ సోయం బాపురావు మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం గిరిజనుల కోసం అమలు చేస్తున్న పథకాలను అమలు కాకుండా ప్రధాని నరేంద్రమోదీ అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. బోథ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆయన తన నామినేషన్ వేసిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఎంపీ సోయం బాపురావు ప్రధాని గిరిజనుల అభివృద్ధికి అడ్డుపడుతున్నారనే చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

ఈ వీడియో చూసిన బీజేపీ పెద్దలు ఆయన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎంపీ నిధులు తన సొంత ఖర్చులకు వాడుకున్నారని చేసిన వ్యాఖ్యలు కూడా దుమారం లేపాయి.

## రూ.5 వేల పింఛన్ ఇస్తామన్న కేసీఆరే గెలుస్తడు..

ముసలోళ్లకు రూ.5 వేల పింఛన్ ఇస్తామన్న ముఖ్యమంత్రి కేసీఆరే మల్ల గెలుస్తడని ఆదిలాబాద్ జిల్లాకు చెందిన 103 ఏండ్ల వృద్ధుడు రాజన్న పేర్కొన్నాడు. ఆదిలాబాద్ రూరల్ మండలం కచ్‌కంటిలో స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి జోగు రామన్న ఇంటింటా ప్రచారం నిర్వహించగా.. శతాధిక వృద్ధుడు రాజన్నతో మాట్లాడారు. ఓటు వేయాలని కోరగా.. మా వృద్ధుల ఆశీర్వాదం ఎల్లప్పుడు మీకు, కేసీఆర్ సార్‌కు ఉంటుందని పేర్కొన్నాడు. ముందు ఏ సర్కారు కూడా ముసలోళ్ల గురించి పట్టించుకోలేదని, రూ.2వేల పింఛన్‌తో మందులు, ఇతర అవసరాలు తీర్చుకోవడంతోపాటు కుటుంబంలో తమకు గౌరవం లభిస్తున్నదని ఆప్యాయతగా తెలిపాడు. మూడోసారి కూడా కేసీఆరే సీఎం అవుతాడని దీవించాడు.

– ఆదిలాబాద్, నవంబర్ 11(నమస్తే తెలంగాణ)


ఎమ్మెల్యే జోగు రామన్నతో మాట్లాడుతున్న 103 ఏండ్ల వృద్ధుడు రాజన్న